# సమస్యల పరిష్కారానికే రైతు వేదికలు



రైతు వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్, అక్టోబర్ 3: రైతులు వ్యవసాయ సాగులో ఎటువంటి సమస్యలు ఎదురైనా వాటిని చర్చించి పరిష్కరించేందుకు ప్రభుత్వం రైతు వేదికల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.

- **ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

ఫరూఖ్‌నగర్ మండలంలోని చించోడు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతువేదికను మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. రానున్న రోజుల్లో రైతులకు సాగులో సమస్యలు వస్తే రైతు వేదికలలో ఏర్పాటు చేసే ఆధునిక డిజిటల్ పద్ధతిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార యూనియన్ చైర్మన్ రాజావరప్రసాద్, ఎంపీపీ ఖాజా ఇద్రీస్ అహ్మద్, సర్పంచ్‌లు బాలమణి, రాఘువేందర్‌గౌడ్, రుక్సనా బేగం, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి, ఏడీ రాజరత్నం, ఏఈ నిశాంత్, విస్తరణ అధికారి తేజ్ కుమార్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బతుకమ్మ చీరలు పంపిణీ



గ్రామాలకు బతుకమ్మ చీరలను సరఫరా చేయిస్తున్న ఎంపీడీవో

షాబాద్, అక్టోబర్ 3: గ్రామాల్లో బుధవారం నుంచి బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అనురాధ అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో ప్రభుత్వం నుంచి మండలానికి వచ్చిన బతుకమ్మ చీరలను ఆయా గ్రామ పంచాయతీలకు సరఫరా చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మండలంలోని 41 గ్రామ పంచాయతీలకు సంబంధించి 15,600 బతుకమ్మ చీరలు ప్రభుత్వం అందజేసినట్లు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మాచన్‌పల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. మిగతా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి చీరలు అందజేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం నర్సింహులు, ఎంపీవో హన్మంత్‌రెడ్డి, ఐకేపీ సిబ్బంది మల్లేశ్, అంజయ్య తదితరులున్నారు.

## షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో ఆరోగ్యమేళా



ఆరోగ్యమేళాను ప్రారంభిస్తున్న డాక్టర్ బసంత్ గార్గే

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్ 3 : ప్రజలకు చేరువగా వైద్య సేవలు అందించేందుకు భారత ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భవ హెల్త్‌కార్డుతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని నేషనల్ హెల్త్ అథారిటి అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బసంత్ గార్గే అన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖాన ఆవరణలో నిర్వహించి ఆరోగ్యమేళా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ జయలక్ష్మితో కలిసి ప్రారంభించారు.ఈ హెల్త్‌కార్డు ద్వారా ప్రతి సంవత్సరం రూ. 5లక్షల ఇన్సూరెన్స్ వైద్య సేవలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ శ్రీహరి, డాక్టర్లు నందిత, రామకృష్ణ, మల్లికార్జున్, వైద్యాధికారులు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, డీఈవోలు పాల్గొన్నారు.

## మంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

షాబాద్, అక్టోబర్ 3: మండలంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడానికి మంత్రి డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి హాజరవుతున్నట్లు జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంగళవారం జడ్పీటీసీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుధవారం మధ్యాహ్నం 1గంటలకు మండలంలోని మాచన్‌పల్లి నుంచి పోతుగల్ వరకు రూ.6కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులు, 2 గంటలకు హైతాబాద్ గ్రామ పంచాయతీకి అనుబంధ గ్రామమైన హంకుగూడ గ్రామానికి రూ.కోటి నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణం పనులకు రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, హైతాబాద్ సర్పంచ్ కావలి మల్లేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మాజీ సర్పంచ్ దర్శన్, ఉప సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, పి. గోపాల్ తదితరులున్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

## కుంట కట్టను పునరుద్ధరించాలి



కుంట కట్ట వద్ద వివిధ శాఖల అధికారులు, సర్పంచ్ మల్లేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 3: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గ్రామంలోని మాలోని కుంట కట్టను మంగళవారం ఇరిగేషన్, మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ధ్వంసం చేసిన కట్ట పునరుద్ధరణ పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో దాదాపు 350 ముదిరాజ్ కుటుంబాలు 25 ఏండ్లుగా కుంటపై ఆధారపడి ఉపాధి పొందుతున్నాయి. పది రోజుల కిందట ప్రభుత్వం నుంచి మంజూరైన 78 వేల చేప పిల్లలను కుంటలో వదిలినట్టు ముదిరాజ్ కులస్తులు తెలిపారు. ఇటీవల పలువురు వ్యక్తులు కుంట కట్టను ధ్వంసం చేసి, పైపుల ద్వారా నీటిని బయటకు వదిలారని చెప్పారు. కట్టను ధ్వంసం చేసి, చేప పిల్లలను బయటకు వదిలిన వారిపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 11 మందిపై పోలీసులు కేసు కూడా నమోదుచేశారు. దీనిపై ఇరిగేషన్ ఏఈఈ ఎండీ తస్ఫీన్ రజా, ఆర్ఐ భిక్షపతి, మత్స్యశాఖ అధికారులు.. స్థానిక సర్పంచ్ మల్లేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి కుంటను పరిశీలించారు. తాము కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. దీనిపై పూర్తి వివరాలను ఉన్నతాధికారులకు పంపినట్లు చెప్పారు. మరోవైపు.. కుంట తమ పట్టా భూమి అని ధ్వంసం చేసినవారు చెప్తున్నారు. అయినప్పటికీ, నీళ్లు ఉన్నన్ని రోజులు దాన్ని ధ్వంసం చేసేందుకు వీలు లేదని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేశారు. అధికారుల వెంట ముదిరాజ్ సంఘం సభ్యులు చింతకాయల భాస్కర్, సుధాకర్, జంజాల శ్రీధర్, రావుల యాదయ్య, శ్రీను, జంగయ్య, భిక్షపతి, రాములు, కృష్ణ, భాస్కర్, నాగరాజు, ప్రభాకర్, శ్రీను, బాలరాజు, మల్లయ్య, సత్తయ్య, అశోక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొసీడింగ్ అందజేత

కడ్తాల్, అక్టోబర్ 3 : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో గ్రామాలు, తండాలు అన్ని విధాలా అభివృద్ధి సాధించాయని జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డిని కడ్తాల్ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ కలిశారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణానికి రూ.25 లక్షల విలువ గల ప్రొసీడింగ్స్‌ను జడ్పీటీసీకి అందజేశారు.

**షాద్‌నగర్‌రూరల్, :** ఫరూఖ్‌నగర్ మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం జడ్పీ నిధుల నుంచి రూ.15లక్షలను జడ్పీ చైర్మన్ అనితారెడ్డి మంజూరు చేసినట్లు మంగళవారం జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి తెలిపారు. ప్రొసీడింగ్ పత్రాలను జడ్పీటీసీ అందుకున్నారు. నిధుల మంజూరు పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE : AT. L.B. NAGAR**
**A.S. NO.46 OF 2020**

Between:
Kommu Chinna Lachaiah and Others ......**Appellants**
**AND**
Kommu Ramulu and Others ......**Respondents**

**NOTICE**

To
1. Chakali Anjaiah S/o. Chinna Jangaiah, Age:30 years, Occ: Washer man,
2. Chakali Abbaiah S/o. Chinna Jangaiah, Age:38 years, Occ: Washerman,
3. Chakali Lalaiah S/o. Chinna Jangaiah, Age:43 years, Occ: Washerman,
4. Chakali Jangaiah S/o. Achaiah, Age:42 years, Occ: Washerman,
5.D.Madhava Reddy S/o. Late Ram Reddy, Age:35 years, Occ: Agriculture.

Please take notice that the above mentioned case appellants filed aggrieved judgment passed by the Hon'ble Senior Civil Judge, Ibrahimpatnam and same is coming for appearance of respondent No.7 to 9, 13 and 17. The Hon'ble Court posted for respondents No. 7 to 9, 13 and 17 notices on 10.10.2023. If any persons having any claims or objection, they may appear before the above mentioned Hon'ble Court on 10.10.2023 at 10-30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

**// By Court Order //**
**M/s. MOHD GULAM HYDER**
**MUDDAM VENKATESHAM**
**Advocates**
**# 20-4-226/11, Motigalli, Hyderabad.**
**Cell No. 9640834569.**


## మన ఊరు -మన బడితో విద్యా వ్యవస్థ మెరుగు

కొత్తూరు, అక్టోబర్ 3: మన ఊరు మన బడి కార్యక్రమంతో తెలంగాణలో విద్యా వ్యవస్థ మెరుగు పడిందని జిల్లా పరిషత్ వైద్య, విద్యా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎమ్మె శ్రీలత అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అందుకు వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు అందించే గౌరవ వేతనం రూ. 3 వేలకు పెంచడం పై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పాఠశాలల్లో మెరుగైన విద్యకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఏడీ పద్మజ, వైద్య, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE IVTH ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR.**
I.A.No.: 319 of 2023
IN
O.S. No. 1286 of 2010

Between:
P.Sunanda ...Petitioner/ Plaintiff
AND
B.Yadi Reddy and others ... Respondents/ Defendants

**NOTICE**

To,
R.10. B.Sugunamma W/o. Late B.Pratap Reddy, Aged 57 Years, R/o. H.No. 5-42/1, Injapur Village, Abdullapurmet Mandal, R.R. District.

Please to take notice that I.A. No. 319/2023 in O.S. No. 1286/2010 is pending before the Hon'ble IVth Addl. Senior Civil Judge, Ranga Reddy District, at L.B. Nagar has been instituted against you, The matter is posted to 10-10-2023 for your appearance and as such, you are hereby directed to appear before the Hon'ble IVth Addl. Senior Civil Judge, Ranga Reddy District, at L.B. Nagar, either in person or through counsel and in the event of your non-appearance on the said day, the case will proceed with and be decided exparte.

**(By the Order of the Hon'ble IVth Addl. Senior Civil Judge, Ranga Reddy District, at L.B. Nagar)**
Sd/- **K.Rajender Reddy**
Advocate,
# H.No.16-2-740/27, Kalyan Nagar, Gaddiannaram, Hyderabad-500060.


## అమ్మాపూర్‌లో ఎన్‌ఎస్‌ఎస్ శ్రమదానం

మొయినాబాద్, అక్టోబర్ 3: అమ్మాపూర్ గ్రామంలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు మంగళవారం శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని అమ్మాపూర్ చౌరస్తాలో ఉన్న జేబీఐఈటీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. గ్రామంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు గోపీకృష్ణారెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కిశోర్‌కుమార్, ఎన్‌ఎస్‌ఎస్ స్టూడెంట్ వలంటీర్లు ప్రవీణ్‌కుమార్, గోపి , అనుష్క, దివ్యరావు పాల్గొన్నారు.



శ్రమదానంలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు


**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీ పోలె జనార్థన్ తండ్రి లేటు పోలె జగన్నాథం, నివాసం: ఇం.నం. 3-3-68, మసీదులేన్ దగ్గర, LB నగర్, హైదరాబాద్-500074 వారు రెండు ప్లాట్లను అనగా 1) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, ఇంజాపూర్ గ్రామం వద్దగల సర్వే నం. 95/2లోని 240 చ.గజాలు లేదా 200 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం. 277ను దాని చట్టబద్ధ యజమాని, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 7876/1992, తేది: 15-07-1992 ద్వారా టైటిల్ పొందిన శ్రీమతి జి. పద్మ భర్త జి. సత్యనారాయణ నివాసం: ఇం.నం. 242/1/8, GBR టవర్స్, చైతన్యపురి, సరూర్‌నగర్, ఆర్.ఆర్.జిల్లా నుండి మరియు 2) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, ఇంజాపూర్ గ్రామం వద్దగల సర్వే నం. 95/2లోని 240 చ.గజాలు లేదా 200 చ.మీటర్ల విస్తీర్ణం ప్లాట్ నం. 218ని దాని చట్టబద్ధ యజమాని, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 12337/1993, తేది: 03-11-1993 ద్వారా టైటిల్ పొందిన శ్రీమతి బి.వి. పద్మావతి భర్త శ్రీ బి.వి. సుబ్బారావు, నివాసం: ఇం.నం. 1-10-1, అశోక్‌నగర్, హైదరాబాద్-500020 నుండి కొనుగోలు చేయుటకు ఉద్దేశిస్తున్నారు. అందువలన బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లతో సహా ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులకు పై సదరు ఆస్తికి సంబంధించి ఏ విధమైన అభ్యంతరం, హక్కు, క్లెయిమ్ లేదా ప్రయోజనం లేదా టైటిల్ తనఖా లేదా తాకట్టు లేదా ఏ ఇతర విధంగా ఉన్నట్లయితే అట్టి వ్యక్తి/వ్యక్తులు ఏవేని తమ క్లెయిమ్‌లు/ అభ్యంతరాలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 10 రోజులలోగా డాక్యుమెంటరీ రుజువుతో స్వయంగా దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో నా క్లయింట్ రెండు ప్లాట్ల అమ్మక వ్యవహారాలతో ముందుకు సాగుతారు మరియు అతని పేరున చట్ట ప్రకారం సేల్‌డీడ్ రిజిస్టర్ చేయించుకుంటారు. ఆ తరువాత ఏదైనా క్లెయిమ్ లేదా అభ్యంతరం రద్దు చేసుకున్నట్లుగా భావించబడుతుంది.

**సం/- పి. శ్రీనాథ్,** అడ్వకేట్
103, సునంద అపార్ట్‌మెంట్, T.V. టవర్ ఎదుట,
మలక్‌పేట్, హైదరాబాద్-500036.
సెల్ నం. 9391018296